ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 1 | పేజీలు: 6 | వెల: రూ.3/- | మంగళవారం 15 ఏప్రిల్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# ధరణి ఓ పీడకల



ధరణి స్థానంలో భూభారతి
ప్రయోగాత్మకంగా మూడు మండలాల్లో అమలు
జూన్ 2 నాటికి పూర్తిస్థాయిలో
అందుబాటులోకి
సాంకేతిక సమస్యలు రాకుండా అధ్యయనం
కొత్త పోర్టల్ ప్రారంభించిన సిఎం రేవంత్

**హైదరాబాద్, ఏప్రిల్ 14 (ప్రభాత ఉదయం):** ధరణికి చెల్లుచీటీ పలికిన ప్రభుత్వం భూభారతి తసుకొచ్చింది. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని శిల్పకళా వేదికగా సిఎం రేవంత్ రెడ్డి చేతుల విరీదుగా.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'భూభారతి' పోర్టల్ ప్రారంభమైంది. తొలుత ఈ కార్యక్రమాన్ని మూడు మండలాల్లో అమలు చేయనున్నారు. జూన్ 2వ తేదీ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఈ పోర్టల్ అందుబాటులోకి రానుంది. ప్రజల నుంచి అవసరమైన సూచనలు స్వీకరించి, తగిన మార్పులు చేయాలని ఇప్పటికే రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. ప్రజల నుంచి వచ్చే స్పందన మేరకు ఈ పోర్టల్‌ను ఎప్పటికప్పుడు ఆధునీకరించనున్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్,మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, మంత్రులు ఉత్తమ్,పొంగులేటి, పొన్నం,జూపల్లి ,మేయర్ గద్వాల విజయలక్ష్మిరీ పలువురు నేతలు, రెవెన్యూ అధికారులు హాజరయ్యారు. పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాతుతూ.. ధరణి రాష్ట్ర రైతులకు ఒక పీడ కల లాంటిదని

..మిగతా 2లో



# ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ

**హైదరాబాద్, ఏప్రిల్ 14 (ప్రభాత ఉదయం):** అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల చేసినట్లు– మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహా అన్నారు. ఏప్రిల్ 14 నుంచి ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని ఈ సందర్భంగా చెప్పారు. ఎస్సీ వర్గీకరణ జీవోను విడుదల చేసిన మంత్రివర్గం.. తొలికాపీని సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం తొలి నుంచి ప్రయత్నం వేగవంతం చేశామని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ అన్నారు. వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టిస్తుందని చెప్పారు. 15 శాతం రిజర్వేషన్లలో అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు అమలు చేస్తామని.. ఇవాళ్టి నుంచి భారీ స్థాయిలో నోటిఫికేషన్లు ఇవ్వనున్నామని చెప్పారు. వర్గీకరణ గురించి గతంలో ఎవరూ పట్టించుకోలేద.. తమ ప్రభుత్వం వచ్చాకే వర్గీకరణ పూర్తైందని అన్నారు. సోషల్ జస్టిస్ కు కాంగ్రెస్ కట్టుబడి ఉన్నదనే దానికి నిదర్శనం అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశంలో కేబినెట్ కమిటీ–వేసి ముందుకు వెళ్లినట్లు మంత్రి దామోదర తెలిపారు. ఏకసభ్య కమిషన్ నియమించి నిస్పాక్షింగా రిపోర్టు ఇచ్చినట్లు చెప్పారు. 90 రోజుల్లో షమీమ్ అక్తర్ కమిటీ– రిపోర్టు ఇచ్చిందని అన్నారు. వర్గీకరణ అంశంలో కొన్ని వేల విజ్ఞప్తులు వచ్చాయని.. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్నట్లు ఈ సందర్భంగా మంత్రి దామోదర తెలిపారు.

# ప్రకృతి ధ్వంసంలో కాంగ్రెస్ బిజీ



మేం రక్షణకు పాటు పడుతుంటే...
వారు ధ్వంసం చేస్తున్నారు
హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూములపై
ప్రధాని విమర్శలు
అంబేడ్కర్‌ను కాంగ్రెస్ అడుగడుగునా
అవమానించింది
వక్ఫ్ చట్టాన్ని దుర్వినియోగం చేసిన
కాంగ్రెస్
హిస్సార్ విమానాశ్రయం
ప్రారంభంలో ప్రధాని మోడీ

2

# గచ్చిబౌలి భూముల్లో చెట్లను నరకలేదు

జంతువులను కూడా చంపలేదు
తెలంగాణపై ఎందుకిలా
మాట్లాడారో ప్రధాని చెప్పాలి
మోడీ వ్యాఖ్యలపై
మండిపడ్డ భట్టి, శ్రీధర్ బాబు తదితరులు

**హైదరాబాద్, ఏప్రిల్ 14 (ప్రభాత ఉదయం):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతోందని కంచ గచ్చిబౌలి భూములను ఉద్దేశించి ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ ప్రభుత్వం తిప్ఇపకొట్టింది. ప్రధాని మోడీ వ్యాఖ్యలకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఘాటుగా స్పందించారు. తెలంగాణ గురించి ప్రధాని మోడీ ఎందుకు అలా మాట్లాడారో మాకు తెలియదు. కానీ కంచ గచ్చిబౌలి భూముల్లో మేం చెట్లను నరకలేదు.. జంతువులను చంపలేదని స్పష్టం చేశారు. అడవులను పెంచి ప్రకృతిని కాపాడటమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉందని.. వాస్తవాలను కోర్టుకు తెలియజేస్తామని పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలిలో అటవీ భూమి లేదని.. ఆ భూముల్లో వివిధ సంస్థలు ఉన్నాయన్నారు. మంత్రి శ్రీధర్ బాబు కూడా ప్రధాని మోడీ వ్యాఖ్యలపై స్పందించారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని.. కోర్టు పరిధిలో ఉన్న ఇష్యూపై ప్రధాని మోడీ ఎందుకు మాట్లాడారని నిలదీశారు. కంచ గచ్చిబౌలిలో అసలు అటవీ భూమి లేదన్నారు. కంచ గచ్చిబౌలి భూములపై బీజేపీ నేతలు తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారని.. వాస్తవాలను మేం కోర్టు ముందు ఉంచుతామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వాలను బద్నాం చేయకండని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతోందని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని ఉద్దేశించి ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ మహేష్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. హెచ్‌సియూలో ప్రధాని మోడీ ప్రారంభించిన 5 బిల్డింగులకు అనుమతులు లేవని.. మున్సిపల్, అటవీ, పర్యావరణ పర్మిషన్లు లేకుండానే లేకుండా భవనాలు నిర్మించారని అన్నారు. అలాగే.. మోడీ ఎన్నికల ర్యాలీల కోసం బీజేపీ లక్షల చెట్లను నరికేసిందని ఆరోపించారు. ఐదేండ్లలో 1.09 లక్షల చెట్లు తొలగించామని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వమే చెప్పిందని గుర్తు చేశారు. అంబానీ, అదానీల కోసం బీజేపీ వేల చెట్లను నరికేందన్నారు. చెట్లను నరకడం బీజేపీ సంస్కృతి అని.. చెట్లను నాటడం కాంగ్రెస్ ప్రభుత్వ విధానమన్నారు. ప్రధాని మోడీ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని.. ఆయన గతం మర్చిపోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. అంతకుముందు హర్యానాలో ప్రధాని మోడీ మాట్లాడుతూ.. అడవులపై బుల్డోజర్లను నడిపించడంలో తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ బిజీగా ఉందంటూ కంచ గచ్చిబౌలి భూములను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తాము పర్యావరణాన్ని కాపాడుతుంటే వాళ్లు నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతున్నారని ఆరోపించారు. గ్యారంటీ–ల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చాక ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బండ్లగూడ భవాని కాలనీ పార్కును ధ్వంసం చేసిన దుండగులు



పార్కును ధ్వంసం చేసిన వ్యక్తితో వాగ్వివాదానికి దిగిన భవాని కాలనీ వాసులు



పార్కులో ఏర్పాటుచేసిన ఆట ఏర్పాట్లను తొలగించిన దృశ్యం

అడ్డుకున్న కాలనీవాసులు
ధ్వంసం చేసిన వ్యక్తిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కాలనీవాసులు
హైడ్రా, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లిన కాలనీవాసులు

బండ్లగూడ, ఏప్రిల్ 14(ప్రభాత ఉదయం) బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిదో వార్డు (భవానీ కాలనీ) లో ఏర్పాటుచేసిన పార్కును సోమవారం ఓ వ్యక్తి జెసిబి తో ధ్వంసం చేశారు. భవాని కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పార్కు ధ్వంసం చేస్తున్న పనులను అడ్డుకున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, హైడ్రా, బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సమన్వయంతో పార్కు నిర్మాణం చేపట్టి స్థానిక శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని కాలనీవాసులు తెలిపారు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ పరిధిలోని 8 వ వార్డ్ భవానీ కాలనీ పార్క్ ను సోమవారం మధ్యాహ్న 3 గంటల సమయంలో కాలనీ ఏర్పాటుచేసిన జగత్ సింగ్ కుమారుడు హీరా సింగ్ ( లాఖన్) తన అనుచరులతో జెసిబి సహాయం తో మొక్కలు, ఫెన్సింగ్ , అట వస్తువులు ద్వంసం చేశారు. దీంతో పార్కులో ఆడుకుంటున్న పిల్లలను , కాలనీ వాసులను భయభ్రంతులకు గురయ్యారు. జరిగిన ఈ సంఘటన ను ఫోన్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుని సదర్ వ్యక్తిని అదుపులోకి తీసుకొని జెసిబి నీ సీజ్ చేశారు.. వెంటనే రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్లో పార్క్ ను ధ్వంసం చేసిన వ్యక్తిపై ఫిర్యాదు చేశారు. పార్కును ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని కాలనీవాసులు హైడ్రా కమిషనర్ , స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక శాసనసభ్యులు టి ప్రకాష్ గౌడ్ కాలనీవాసుల సమాచారం మేరకు పార్కును ధ్వంసం చేసిన వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవాలని ఫోన్ ద్వారా పోలీస్ అధికారులకు సూచించినట్లు కాలనీవాసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాలనీవాసులు పార్క్ స్థలాన్ని కబ్జాకు గురికాకుండా గత కొన్ని నెలలుగా చేస్తున్న సమిష్టి కృషిని అధికారులకు వివరించారు.



# అంబేడ్కర్‌కు ఘనంగా నివాళి

పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 14 (ప్రభాత ఉదయం):** భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రముఖులు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. ట్యాంక్ బండ్ వద్ద ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన వారిలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ,ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ట్యాంక్‌బండ్వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దళిత సంఘాలు, పలువురు నేతలు అంబేద్కర్‌కు నివాళి అర్పించారు.



డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

## అలుపెరుగని పోరాట యోధుడు డాక్టర్ అంబెడ్కర్

**ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి**

చెన్నూర్, ఏప్రిల్ 14. (ప్రభాత ఉదయం) : సమ సమాజ స్థాపనకై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. సోమవారం రోజున భీమారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల నాయకుడు మంతెన సమ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన హాజరై మాట్లాడారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజల పక్షాన నిలబడిన వ్యక్తి అంబేద్కర్ అని, ఆలోచనలే ఆదర్శమని, సమాజంలోని దురహంకారంపై సమసమాజ ఆశాజ్యోతి, అలుపెరుగని పోరాట యోధుడు, కార్మికుల హక్కులు, అన్ని వర్గాల పేద దళిత, బహుజన వర్గాల ప్రజల కోసం తన జీవిత కాలం పోరాటం చేసిన మహోన్నత వ్యక్తిగా ఈ సమాజం చూడాలని ఆయన సూచించారు. అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వారు కాదని ఈ సమాజంలోని ప్రజలందరి వాడని, ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగం రాసిన గొప్ప వ్యక్తి, ప్రజల హక్కులు కాపాడిన మహోన్నత వ్యక్తి తన జీవితమంతా అణగారిన వర్గాల అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేసిన మహోన్నత వ్యక్తని, జాతీయ ఉద్యమంలో, అంబేద్కర్ తన జీవితంలో చిన్నప్పటినుంచి సమాజంలోని అనేక అవమానాలు ఎదురైన వెనుదిరగక వాటిని అంబేద్కర్ ఎదుర్కొన్నారు. అని వివేక్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ధరణి ఓ పీడకల

మొదటి పేజీ తరువాయి...

అభివర్ణించారు. ధరణి పోర్టల్‌తోనే తహసీల్దార్‌పై పెట్రోల్ పోసి హత్య చేసే పరిస్థితి తలెత్తిందన్నారు. గత 65 ఏండ్లుగా భూములకు సంబంధించిన వివరాలను రెవిన్యూ సిబ్బందే కాపాడారు.. కానీ గత బీఆర్ఎస్ పాలకులకు ధరణి వచ్చాకే రెవిన్యూ సిబ్బంది దొంగలుగా కనిపించారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రెవెన్యూ సిబ్బందిని దొంగలుగా చూపి వేలాది ఎకరాలను కొల్లగొట్టిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన భూచట్టాలను ఉన్నఫళంగా తొలగించి.. ధరణి పోర్టల్ తీసుకొచ్చారని.. ధరణితో రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని అన్నారు. ధరణి స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి అన్ని వివరాలను పొందుపరిచిందని అన్నారు. భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని 69 లక్షల కుటుంబాలకు అంకితం చేస్తున్నామని అన్నారు. తెలంగాణలో 100 ఏళ్ల భూముల కోసమే పోరాటం జరిగిందని.. నిజాంకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య పోరాటం చేశారని గుర్తు చేశారు. పాదయాత్ర సమయంలో రాష్ట్రంలోని భూసమస్యలు తెలుసుకున్నానని.. అప్పుడే ధరణి స్థానంలో కొత్త వ్యవస్థ తీసుకురావాలని నిర్ణయించుకున్నామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం వచ్చాక ధరణిని బంగళాఖాతంలో వేస్తామని అనాడే చెప్పాం.. చెప్పినట్లుగానే అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్‌ను తీసేసి దాని స్థానంలో భూభారతి తీసుకొచ్చామన్నారు. వివిధ రాష్ట్రాల్లో భూచట్టాలను పరిశీలించాకే భూభారతి చట్టం రూపొందించామని తెలిపారు. అన్ని వర్గాల నుంచి సలహాలు తీసుకున్నాకే దీనిని ప్రారంభించామన్నారు. పైలెట్ ప్రాజెక్ట్‌గా 4 మండలాలను తీసుకున్నామన్నారు. ప్రతీ గ్రామంలో రెవెన్యూ అవగాహన సదస్సులు నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించామన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే రెవెన్యూ సిబ్బంది ముఖ్యం. రెవెన్యూ సిబ్బందిని మా ప్రభుత్వం 100 శాతం నమ్ముతుందని పేర్కొన్నారు. తాము చేసే తప్పులకు రెవెన్యూ సిబ్బందిని బలి చేసే సంస్కృతికి మేం వ్యతిరేకమని స్పష్టం చేశారు. గత సీఎం కేసీఆర్ రెవెన్యూ శాఖను ఎలా దూషించారో చూశాం. ఎలుక దూరిందని ఇల్లు తగలబెట్టే వ్యవహారం చేశారు. కానీ రెవెన్యూ సిబ్బంది ఆత్మగౌరవమే మా ఆత్మగౌరవమని అన్నారు.

## ప్రకృతి ధ్వంసంలో కాంగ్రెస్ బిజీ

**చండీఘడ్, ఏప్రిల్ 14 (ప్రభాత ఉదయం):** అడవులపై బుల్డోజర్లు నడిపించడంలో తెలంగాణ ప్రభుత్వం బిజీగా ఉందని ప్రధాని మోడీ ఘాటు విమర్శలు చేశారు. ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ప్రధాని ఆరోపించారు. ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని ప్రధాని మోదీ మండిపడ్డారు. హర్యానా రాష్ట్రంలో హిసార్ ఎయిర్‌పోర్టుని ప్రధాని మోదీ ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన్ని స్మరించుకున్నారు. హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పర్యావరణాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంటే.. తెలంగాణలో అటవీ సంపదను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. బాబాసాహెబ్ అంబేద్కర్‌కు కాంగ్రెస్ పార్టీ చేసిన అవమానం మనం ఎప్పటికీ మర్చిపోకూడదని ప్రధాని మోదీ అన్నారు. అంబేద్కర్ జీవించి ఉన్నప్పుడు, ఆ పార్టీ ఆయన్ను పదే పదే అవమానించిందని మండిపడ్డారు. రెండుసార్లు ఎన్నికల్లో ఓడిపోయేలా చేసిందని ఆగ్రహించారు. వ్యవస్థ నుంచి ఆయన్ను దూరంగా ఉంచేందుకు కుట్రలు చేసిందని ధ్వజమెత్తారు. అంబేద్కర్ మరణం తర్వాత, ఆయన జ్ఞాపకాలను తుడిచిపెట్టడానికి ప్రయత్నించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బాబాసాహెబ్ సమానత్వం కోసం నిలబడ్డారని, కానీ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఓటు బ్యాంకు రాజకీయాల వైరస్‌ను వ్యాప్తి చేసిందని ఆరోపించారు. అందుకే వక్ఫ్ సవరణ చట్టం-2025ను వ్యతిరేకిస్తూ మత ఛాందసాన్ని పెంచి పోషిస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఓబీసీలను రెండో తరగతి పౌరులుగా మార్చారని ప్రధాని మోదీ ఆరోపించారు. రిజర్వేషన్ల ప్రయోజనాలు ఎస్సీ, ఎస్టీ, బీసీల వర్గాలకు చేరాయో లేదో తెలుసుకునే విషయాన్ని సైతం కాంగ్రెస్ ఎప్పుడూ పట్టించుకోలేదని మండిపడ్డారు. అధికారం పొందేందుకు రాజ్యాంగాన్ని ఓ ఆయుధంగా కాంగ్రెస్ మార్చిందని ధ్వజమెత్తారు. ఎమర్జెన్సీ సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి అప్పటి కాంగ్రెస్ ప్రధాని.. రాజ్యాంగ స్ఫూర్తిని చంపేశారని విమర్శించారు. రాజ్యాంగం గురించి హస్తం పార్టీ నేతలు పదేపదే మాట్లాడతారని, కానీ దాన్ని ఎప్పుడూ అమలు చేయలేదని చురకలు అంటించారు. వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ వైఖరిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. ముస్లిం ఛాందసవాదులను బుజ్జగించడం మాత్రమే కాంగ్రెస్‌కు తెలుసునని, కొత్త చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ స్వప్రయోజనాల కోసం వక్ఫ్ చట్టంలోని రూల్స్‌ను మార్చేసిందని ఆరోపించారు. ముస్లింలపై అంత ప్రేముంటే పార్టీ అధ్యక్షుడి పదవి ముస్లింలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో 50 శాతం టిక్కెట్లు- వారికే ఇచ్చి, వారు గెలిచి ఉంటే తమ అభిప్రాయాలను వారు వ్యక్తం చేసి ఉండేవారు కాదా అని నిలదీశారు. ఎవరికీ మంచి చేయరాదన్నదే కాంగ్రెస్ ఉద్దేశమని అన్నారు. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేస్తున్న నిరసనలపై ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో వక్ఫ్ రూల్స్‌ను తమ స్వార్థానికి మార్చేసిందని ఆరోపించారు. అధికారం కోసం పవిత్రమైన రాజ్యాంగాన్ని ఆయుధంలా వాడుకుంటూ.. ఓటు బ్యాంకు వైరస్‌ను వ్యాప్తి చేసిందని అన్నారు. ముస్లింలకు మద్దతుగా నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు వారికి పార్టీలో ఉన్నత స్థానాలను ఇవ్వలేదని ప్రశ్నించారు. ముస్లిం అభ్యర్థులకు 50 శాతం ఎన్నికల టిక్కెట్లను ఎందుకు రిజర్వ్ చేయలేదని నిలదీశారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో ఈ విమానాశ్రయం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ పాటించిన విధానాలే తమ ప్రభుత్వానికి స్ఫూర్తినిస్తున్నా యన్నారు. కానీ.. దేశ ప్రజల కోసం ఆయన రూపొందించిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ అధికారం పొందేందుకు ఒక సాధనంగా వాడుకుంటోందని విమర్శించారు.



గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో



మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత ఆధ్వర్యంలో

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14(ప్రభాత ఉదయం)భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బాబాసాహెబ్ కాంస్య విగ్రహానికి జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, ఉద్యోగ ఉపాధ్యాయ కుల సంఘాల నాయకులు, కాంగ్రెస్ మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత, మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డికె స్నిగ్ధారెడ్డి, జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హన్మంతు నాయుడు, సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్, వివిధ పార్టీల ప్రతినిధులు, విద్యార్థి సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గద్వాల, అలంపూర్ నియోజకవర్గ కేంద్రాలతో పాటు మండలకేంద్రాలు, గ్రామాల్లో సైతం ఆయన విగ్రహాలు, చిత్రపటాల వద్ద ఘన నివాళులర్పించారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాల నాయకులతో పాటు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఉన్నతాధికారులు సైతం జయంతి వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ కు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవభారత నిర్మాణంలో డా.బి.ఆర్.అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైందన్నారు. సమాజంలో అంటరానితనం, బానిసత్వం, అస్పృశ్యతల నిర్మూలనకు, వివక్ష పై అలుపెరుగని పోరాటం చేసి, అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కే దక్కుతుందని అన్నారు. సమాజంలోని అంటరానితన్నాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ముందుకెళ్లాలని సూచించారు.



నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో..



సీపీఐ ఆధ్వర్యంలో




## అందరివాడు డా. బిఆర్ అంబేద్కర్

**డాక్టర్ మంగళగిరి శ్రీనివాసులు**

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14(ప్రధాన ఉదయం) గద్వాల జిల్లా కేంద్రంలో గల పీజీ సెంటర్ గద్వాల ఆవరణలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ అధ్యాపకులు డా మంగళగిరి శ్రీనివాసులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అంబేద్కర్ దళితవాడలో పుట్టి దేశ%తీ% విదేశాలలో చదువుకొని దేశానికి దిశా నిర్దేశం చేసిన గొప్ప మహనీయుడని, రాజ్యాంగం ద్వారా హక్కులను కల్పింపచి, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిన మేధావి అని, సమాజానికంతటికి విజ్ఞానాన్ని అందించి అందరివాడుగా నిలిచిన మహోన్నతమైన మనిషి అంబేద్కర్ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు ఘనంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలను అర్పిస్తూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు డా. మంగళగిరి శ్రీనివాసులు, మహమ్మద్ రాఫి, అధ్యాపకేతర బృందం, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బాబసాహెబ్ అంబేద్కర్ ఒక గొప్ప న్యాయవాది

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు**



కూకట్ పల్లి, ఏప్రిల్ 14 (ప్రభాత ఉదయం) బాబసాహెబ్ అంబేద్కర్ ఒక గొప్ప న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, ప్రపంచ మేధావిగా గుర్తింపబడ్డారు, అలాగే భారత రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ మహనీయుడుగా నిలిచి ఉన్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఆహ్వాన మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు బాలానగర్ డివిజన్ పరిధిలోని జాతీయ రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఇందిరానగర్ కమిటీ, సంజీవయ్య నగర్ దళిత సంఘం, ఫిరోజ్ గూడ లోని అంబేద్కర్ విగ్రహానికి కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134'వ జయంతి వేడుకల్లో రాజేశ్వరరావు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి అందరికీ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు కి దళిత సంఘం నాయకులు ఘన స్వాగతం పలికి సన్మానించారు.





## మల్కారంలో ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**పంచాయతీ కార్మికుల సన్మానించిన కారుకొండ రమేష్**

శంషాబాద్, ఏప్రిల్ 14( ప్రభాత ఉదయం) రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను శంషాబాద్ మండలంలోని మల్కారంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ శంషాబాద్ మండల నాయకుడు కారుకొండ రమేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో యువకులతో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే దేశంలో ప్రతి ఒక్కరికి తమ హక్కులు లభిస్తున్నాయని రమేష్ అన్నారు. అంబేద్కర్ ఆలోచనలను ఆయన ఆశయాలను అందరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులు సిబ్బందిని శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని అన్ని యువజన సంఘాల వారు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి అంటరానితనంపై అలుపెరుగని పోరాటం చేసిన దిశాలి బాబాసాహెబ్ అంబేద్కర్

**కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**



కూకట్‌పల్లి, ఏప్రిల్ 14 (ప్రభాత ఉదయం) బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి అంటరానితనంపై అలుపెరుగని పోరాటం చేసిన దిశాలి బాబాసాహెబ్ అంబేద్కర్ అని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డా. అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం లోని దయారు గూడ, బాలానగర్ వై జంక్షన్ లలో గల అంబేద్కర్ విగ్రహాలకు కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ తో కలిసి కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ రథయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాస్ రావు, ఎస్ఐ రామక్రిష్ణ, మేకల రమేష్, సింగూరి పాండు, మేకల సుదర్శన్, సంజీవ రావు, అనిల్ కుమార్, మేఘనాథ్, బచ్చలి హరి, పోతురాజు యాదగిరి, శివ చౌదరి కృష్ణవేణి, జ్యోతి, పాల్గొన్నారు.

## అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం తపించిన మహానేత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్

**భారత దేశంలో రాజ్యాంగం ప్రజాస్వామ్యం హక్కులు ప్రమాదంలో పడుతున్నాయి**

**వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది: టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం**

కూకట్‌పల్లి, ఏప్రిల్ 14 (ప్రభాత ఉదయం) భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బాబాసాహెబ్ డా. బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో పలు అంబేద్కర్ విగ్రహాలకి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ... అంబేద్కర్ భారతీయ న్యాయనిపుణుడు, ఆర్థికవేత్త, రాజకీయవేత్త, దళిత హక్కుల పోరాట యోధుడు నేటి స్వతంత్ర భారతదేశ నిర్మాణంలో ఆయన చేసిన లెక్కలేనన్నిసేవలను గౌరవించటానికి అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకుంటామని అన్నారు. దేశంలోని అణగారిన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారికత కోసం తన జీవితం చివరి వరకూ పోరాటం చేసిన మహనీయుడు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ తన జీవితంలో ఎక్కువ భాగాన్ని అణగారిన వర్గాల కోసం సాధికారత, ఆందోళనలకు అంకితం చేశారని, దేశంలోని ప్రతీ పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం, మానవతా విలువలు నేర్పిన మహనీయుడని, స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా, రాజ్యాంగ పరిషత్తు సభ్యుడిగా అంబేద్కర్ విశేష శ్రమవహించి రాజ్యాంగం రచించటం భారత రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘసంస్కర్తగా, మహామేధావిగా విఖ్యాతుడైన డా. అంబేద్కర్ భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడని అన్నారు. దేశం గర్వించేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. దేశవ్యాప్తంగా అనేక సంక్షేమ పథకాలు పేదల దరిచేరుతున్నాయంటే దానికి అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే ముఖ్య కారణామన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. బీజేపీ పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందని, మత రాజకీయాలను అడ్డుకోవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, దేశాభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీదే కీలక పాత్ర అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు అదిముల్ల రాము, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిడిమెట్ల రమేష్, డివిజన్ ల అధ్యక్షులు కృష్ణ రాజపుత్, మేకల రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూము వినయ్, ఎల్లేష్ యాదవ్, రఘు నాథ్, నరసింహ



యాదవ్, హేమంత్, శేఖర్ గజానంద్, మేకల నర్సింగ్ రావు, కృష్ణ వేణి, అనిల్, కట్టా నర్సింగ్ రావు, కలికోట శంకర్, రవి స్టీవెన్సన్, కర్కే నిఖిల్, టింకు, దళిత సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

# రాజేంద్రనగర్‌లో ఘనంగా
# డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ జయంతి వేడుకలు



మాట్లాడుతున్న చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి

## దేశానికి దిక్కై నిలిచిన అంబేద్కర్

**కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

బుద్వేల్, ఏప్రిల్ 14(ప్రభాత ఉదయం): డాక్టర్ అంబేద్కర్ అంటే చిన్ననాడు తనకు తెలియదని, ఇంట్లో దుకాణం వద్దకు వెళ్లి సరుకులు తెమ్మని చెబితే ... వెళ్ళినప్పుడు సరుకులు ఎక్కడినుంచి తెచ్చావని అడిగినప్పుడు ఒక బొమ్మ ఉంటుంది ఇలా వ్రేలు పెట్టి చూపిస్తున్నట్లు ఉంటుంది కదా అక్కడ నుంచి తీసుకువచ్చానని చెప్పేవాడినని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గుర్తు చేసుకున్నాం. అప్పట్లో మా తండ్రి గారు ఆయన దేశానికి దిక్కై నిలిచిన మహనీయుడు అంబేద్కర్ అని చెప్పారని అప్పటినుంచి ఆయన గురించి తెలుసుకున్నానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. రాజేంద్రనగర్ లో సోమవారం జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అంబేద్కర్ ను మొదట్లో ఓ పార్టీ వారే ఓడించార ని గుర్తు చేశారు. నేడు ప్రధాని నరేంద్ర మోడీ అంబేద్కర్ కు అధిక ప్రాధాన్యత ఇచ్చి దేశవ్యాప్తంగా ఆయనకు గుర్తింపు తీసుకువచ్చి ప్రజల్లో అంబేద్కర్ చేసిన సేవలను తెలియజేస్తున్నాడని తెలిపారు. దేశానికి వ్యతిరేకంగా నిలిచిన వారిని ఇక్కడి నుంచి వెళ్ళండి అని చూపుతున్నట్లు నేడు ఆయన విగ్రహం కనిపిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మైలార్ దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ లో భారత రత్న, రాజ్యాంగ నిర్మాత, బాబా సాహెబ్ డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న జర్నలిస్టులు

## డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న స్పీకర్ ప్రసాద్ కుమార్

రాజేంద్రనగర్, ఏప్రిల్ 14(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్లో డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సర్కిల్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.సోమవారం జరిగిన ఈ జయంతి వేడుకలకు ముఖ్య అతీతులుగా తెలంగాణ శాసనసభపతి గడ్డం ప్రసాద్ కుమార్ , చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,స్థానిక శాసనసభ్యులు తోలకంటి ప్రకాష్ గౌడ్ , మాజీ శాసనమండలి చైర్మన్ కనకమామిడి స్వామి గౌడ్ , పట్లోళ్ల కార్తీక్ రెడ్డి , కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి లు లు పాల్గొన్నారు . ఈ సందర్భంగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... డాక్టర్ అంబేద్కర్ అన్ని వర్గాల అభివృద్ధి కోసం రాజ్యాంగంలో హక్కులను పొందుపరిచారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రేమదాస్ గౌడ్ , బిజెపి నాయకులు మల్లారెడ్డి ,వై శ్రీధర్ ,బొక్క బాల్ రెడ్డి ప్రేమ్ గౌడ్ , డాక్టర్ అమరేందర్, జీవన్ దాస్, నర్సింహా, పోతురాజ్ యాదయ్య , డేవిడ్ ,శ్రీరాములు, కనకమామిడి జంగయ్య, పలుగుచెరువు మహేష్, అనుముల జాన్ పాల్, చెరుకు అమరేందర్, సదాలక్ష్మి ,మంత్రి చంద్రశేఖర్ ,పంబల రాజు ,పచ్చ నర్సింగ్ రావు, కోరని సదానందం, ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, కోశాధికారి మంగళారం శ్రీనివాస్, బొక్క ప్రభాకర్ రెడ్డి, రగడంపల్లి శ్రవణ్ కుమార్ ,గోల్కొండ రాజ్ కుమార్, పలుగుచెరువు మహేందర్ ,బర్ల సుమన్, లేవి రాజు, విశాల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## పశు వైద్య విశ్వవిద్యాలయంలో ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



రాజేంద్రనగర్, ఏప్రిల్ 14(ప్రభాత ఉదయం) శ్రీ పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి, విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు, సిబ్బంది ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పశు వైద్య విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ %తీవవ% జ్ఞాన ప్రకాష్ గారు మొట్టమొదటి %వ%- న్యూస్ లెటర్ ప్రచురణను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం పరిధిలో జరుగుతున్నటువంటి పరిశోధన, నూతన పరిశోధన ఆవిష్కరణలు, జాతీయ అంతర్జాతీయ సదస్సులు, అనేక విస్తరణ కార్యక్రమాలు, విద్యార్థుల గురించి జరిపే కార్యక్రమాలు, రైతులకు అందించగలిగే సాంకేతిక పరిజ్ఞానం గురించిన అనేక విషయాలను దీంట్లో పొందుపరుస్తారని వివరించారు. అనేక సంబంధిత సంస్థలకు కూడా %వ%- న్యూస్ లెటర్ ని పంపిస్తామని వివరించారు. ఈ న్యూస్ లెటర్ ను రూపొందించినటువంటి టీమ్ ని కూడా ఆయన అభినందించారు. అంతేకాకుండా క్రమం తప్పకుండా %వ%- న్యూస్ లెటర్ని ప్రచురించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ ప్రొఫెసర్ ఏ. శరత్ చంద్ర గారు మరియు విస్తరణ సంచాలకులు ప్రొఫెసర్ ఎం కిషన్ కుమార్ గారు, %వ%- న్యూస్ లెటర్ ఎడిటర్ ప్రొఫెసర్ సత్యనారాయణ , కంట్రోలర్ ప్రదీప్ , అసోసియేట్ ఎడిటర్ డాక్టర్ శివకుమార్ , విశ్వవిద్యాలయ నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న వైస్ ఛాన్సర్ జానయ్య

## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాంగం దోహదం**

**డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలను నేటితరం యువత ముందుకు తీసుకెళ్లాలి**

రాజేంద్రనగర్, ఏప్రిల్ 14(ప్రభాత ఉదయం)డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలను నేటితరం యువత ముందుకు తీసుకెళ్లాలి: వైస్ ఛాన్సర్ జానయ్య రాజేంద్రనగర్, ఏప్రిల్ 14(ప్రభాత ఉదయం)డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలను నేటితరం యువత ముందుకు తీసుకెళ్లాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీంరావు అంబేద్కర్ 134వ జయంతిని ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ క్యాంపస్ లోని పరిపాలన భవనంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య పాల్గొని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలను నేటితరం యువత కొనసాగించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో అణగారిన, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం, రాజ్యాంగంలో హక్కులు కల్పించి వారి సామాజిక, ఆర్థిక ప్రగతికి బాటలు వేసిన గొప్ప దార్శనికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జానయ్య కొనియాడారు. సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాంగం దోహదం చేస్తుందని, అనేక సమస్యలకు రాజ్యాంగం పరిష్కారం చూపుతోందని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో మనంఅందరం పనిచేయాలని తెలిపారు. ప్రస్తుత సమాజంలో జ్ఞానమే గొప్ప సంపదని చాటి చెప్పి, నిరూపించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. కాబట్టి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితాన్ని ఈ తరం యువత ఆదర్శంగా తీసుకొని పట్టుదలతో అనుకున్న లక్ష్యాలను సాధించాలని, అలాగే సమాజ శ్రేయసు కోసం, రైతాంగ అభ్యున్నతి కోసం కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ తో పాటు, యూనివర్సిటీ అధికారులు బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు, రాజ్యాంగ నిర్మాణం గురించి వివరించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విశ్వవిద్యాలయ ఎస్సీ, ఎస్టీ బోధన, భోదనేతర ఉద్యోగుల సంఘం రూపొందించిన క్యాలెండర్ను ఉపకులపతి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులతో పాటు, బోధన బోధనేతర ఉద్యోగులు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

**సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి**

బాలాపూర్, ఏప్రిల్ 14(ప్రభాత ఉదయం) భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి అన్నారు. సోమవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

**భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం...**

భారత కమ్యూనిస్టు పార్టీ బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బాలాపూర్ చౌరస్తా లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు... ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి జర్పుల శివ నాయక్ మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి బండ యాదమ్మ యాదవ్,సిపిఐ పార్టీ మండల నాయకులు పిచ్చిరాజు, దేరంగుల శంకరయ్య , జాటోత్ రెడ్యా నాయక్,జంగారెడ్డి, రమావత్ చత్రు నాయక్, జాజాల అంజయ్య , జాటోత్ సోమ్లు నాయక్, ముత్యాలు , స్వామి , దాసరి రమేష్ దాసరి ,మల్లేష్ లు పాల్గొన్నారు... ఈ సందర్భంగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ ...దేశవ్యాప్తంగా భారత రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు దేశ ప్రజలు మొగ్గుచూపుతుంటే ఈ దేశంలో అధికారం చేపట్టిన కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తుందని రాజ్యాంగాన్ని అమలు చేయడంలో చిత్తశుద్ధి లేదని భారత రాజ్యాంగ రక్షణనే దేశ ప్రజలకు రక్షణ అని భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు... దేశంలో శాంతి, అసమానతలు పెట్రేగిపోతున్నాయని ఆర్థిక వనరులని సంపన్నులకు దోచిపెడుతున్నారని పేదవాడు పేదవాడిగా ధనవంతుడు మరింత ధనవంతుడిగా తారతమ్యాలు పెరుగుతున్నాయని ఇటువంటి అసమానతుల సమాజాన్ని పెంచి పోషిస్తుందని అసమానతలు లేని సమ సమాజం కోసం పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు... సిలిండర్ గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను ప్రభుత్వం వెంటనే తగ్గించాలని లేకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.





మాట్లాడుతున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

## ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఐక్యంగా ముందుకు సాగాలి

**ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్**

బుద్వేల్, ఏప్రిల్ 14(ప్రభాత ఉదయం) : ఎస్సీ, ఎస్టీ, బీసీలు మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగానే ఐక్యమత్యంగా ఉండటం కాదని, ఎన్నికల సమయంలో కూడా 15 రోజుల ముందే కూర్చుని ఐక్యమత్యంగా ఉండి తమ వారికి అండగా ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు ఎడ్లకాడి సూర్యం, ప్రధాన కార్యదర్శి దాసరి రమేశ్ ల ఆద్వర్యంలో సోమవారం రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాజేంద్రనగర్ సర్కిల్ లో రెండు వేల గజాల స్థలాన్ని చూపిస్తే అందులో మహనీయుల పేరుతో భవనం నిర్మించడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఆ ప్రాంతంలో ఒఅంబేద్కర్ విగ్రహాన్ని తన స్వంత ఖర్చులతో పెడతానని హామీ ఇచ్చారు. అయితే జయంతి రోజు మాట్లాడి తిరిగి మరిచిపోవద్దన్నారు. డాక్టర్ అంబేద్కర్ అ రోజులలోనే అమెరికా లో చదువుకున్నారని, ప్రజలందరి కోసం పాటుపడ్డారని, ఆయన ఆశయాలలో కొన్నిం టినైన సాదించడానికి మనమందరం కృషి చేయాలన్నారు. తెలంగాణ ను నేను తెచ్చానని ఒకరు, ఇచ్చింది నేనని ఒకరు అంటారని, 1300 మంది విద్యార్థుల ఆత్మబలిదానాలతో తెలంగాణ వచ్చిందన్నారు. వారి గురించి వారి కుటుంబాల కోసం ఆలోచించాలన్నారు. నాకు మంత్రి పదవి రాక పోవడమే మంచిదని అనుకుంటా.. ఒక వేళ మంత్రి పదవి వస్తే ప్రజలను కలవలేక పోయేవాణ్ణిమోనన్నారు. రోజుకు ఐదు వందల మందిని కలుస్తానని, అలా కలిసే అవకాశం మం త్రి అయితే ఉండదేమోనన్నారు. అంబేద్కర్ ఆశీర్వాదాలతో మంత్రి పదవి వస్తే తీసుకుం టానన్నారు. అంబేద్కర్ జయంతి వేడుకలలో అంబేద్కర్ కోసమే మాట్లాడాలన్నారు. వేదికపై రాజకీయాలు మాట్లాడ వద్దన్నారు

**ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ కు మంత్రి పదవి ఇవ్వాలి.**

రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన టి.ప్రకాశ్ గౌడ్ కు మంత్రి పదవి ఇవ్వాలని టీఎన్జీవోస్, కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్ఎం హుస్సేనీ ముజీబ్, ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సుల్తాన్ అమరేందర్ లు అన్నారు. రాజేం ద్రనగర్ నియోజకవర్గం ప్రజల తరపున డిమాండ్ చేస్తున్నామని, ప్రకాశ్ గౌడ్ కు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎ.సదాలక్ష్మి, వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ బి.విద్యాసాగర్, పలుగుచెరువు మహేశ్, మంగలారం శ్రీనివాస్, వనం నర్సింహ్మా మాదిగ, పి.జీవన్స్. పోతురాజు యాదయ్య. తలారి అశోక్, పంబాల రాజు, పచ్చ నర్సింగ్ రావు, మంత్రి చంద్రశేకర్, కనకమామిడి జంగయ్య, డాక్టర్ వి. శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



ఎర్రబోడలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పి కార్తీక్ రెడ్డి తదితరులు

## భారతదేశానికి మార్గదర్శి అంబేద్కర్

బుద్వేల్, ఏప్రిల్ 14(ప్రభాత ఉదయం): స్వాతంత్ర్య భారతదేశానికి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మార్గదర్శిగా నిలిచారని బీఆర్ఎస్ రాజేందర్ నియోజకవర్గం ఇంచార్జి పి కార్తీక్ రెడ్డి అన్నారు. ఎర్ర బోడ, రాజేంద్రనగర్ ప్రాంతాలలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహాల కు బీ ఆర్ ఎస్ కార్పొరేటర్ పి అర్చన జయప్రకాష్, మైలార్ దేవుపల్లి డివిజన్ బీ ఆర్ ఎస్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేశ్, యువత అధ్యక్షుడు అక్కెం రాఘవేందర్ యాదవ్, యువ నాయకుడు నోముల రాము యాదవ్, రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పొరెడ్డి ధర్మారెడ్డి లతో కలసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన అమెరికాలోని కొలంబియా యూనివర్సిటీలో, ఇంగ్లాండ్‌లోని లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో చదివి దేశానికో గొప్ప ఆస్తిగా మారారన్నారు. అంబేద్కర్ కేవలం రాజ్యాంగ రచయితనే కాకుండా, సామాజిక విప్లవకారుడు కూడా అన్నారు . అణగారిన వర్గాల హక్కుల కోసం, విద్యా హక్కు, మహిళా సమానత్వం కోసం, అడ్డంకులు లేని సమాజ నిర్మాణం కోసం ఎంతో కృషి చేశారన్నారు . "జ్ఞానం, సంఘటనం, పోరాటం" అనే ఆయన నినాదం ప్రతి భారతీయుడికి ప్రేరణగా నిలిచిందని గుర్తు చేశారు. ఈ రోజు మనం ఆయనను గుర్తించడమే కాదు %-% ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు లభించే సమాజం నిర్మించడమే ఆయనకు నిజమైన నివాళి అన్నారు ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేశ్ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు పొరెడ్డి ధర్మారెడ్డి, సూర్యం , జీవన్ దాస్, ఎన్ రాము యాదవ్ అక్కెం రాఘవేందర్ యాదవ్, బండ రాజేష్ యాదవ్ , మైసి రెడ్డి , చంద్రశేఖర్ రెడ్డి, అరుణ్ ముదిరాజ్, సురేష్ ముదిరాజ్ , చిరంజీవి , శ్రీనుప్ప, అశోక్ కుమార్, ఈశ్వర్, సునీల్, వెంకటేష్, భాస్కర్ , గిరిబాబు, ప్రదీప్, మహేందర్, జీవన్, యాదగిరి, శేఖర్ యాదవ్, శరత్ గౌడ్ , శ్రవణ్ కుమార్, మల్లేష్, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.



రక్త దానం చేస్తున్న యువకులు

## కాటేదాన్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో రక్తదానం

బుద్వేల్, ఏప్రిల్14(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ టీఎన్జీవోస్ కాలనీ మణికంఠ హిల్స్ లో గల శ్రీ అయ్యప్ప స్వామీ దేవాలయం ఆవరణలో కాటేదాన్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం నిర్వహించారు. విషు సందర్భం గా నిర్వహించిన ఈ రక్తదాన శిభిరంలో 150 మంది యువత పాల్గొని రక్తదానం చేశారు. తలసేమియ వ్యాధి తో బాధపడుతున్న వారికి రక్తదానం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ రక్తదాన కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అయ్యప్ప సేవా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14వ తేదీన కాటేదాన్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తు వస్తున్నామన్నారు.



## సైబర్ నేరాలపై ప్రజల అప్రమత్తంగా ఉండాలి

### కేటిదొడ్డి ఎస్ఐ బి.శ్రీనివాసులు

#### సైబర్ నేరాలపై అవగాహన

గద్వాల ప్రతినిధి:కేటిదొడ్డి మండలంలోని కొండాపురం గ్రామంలో జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు సోమవారం కేటిదొడ్డి ఎస్ఐ బి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం ప్రజలకు సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాల గురించి, బాల్య వివాహాలు, ఫోక్స్ చట్టం, షీ టీమ్స్, ట్రాఫిక్ చట్టాలు, సీసీ కెమెరాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ బి.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. తెలియని వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం ఓటీపీలు చెప్పరాదన్నారు. బాలికలపై అత్యాచారాలకు పాల్పడటం, బాల్య వివాహాల చేయడం, వారిని ప్రొత్సహించడం వంటివి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళా బృందం, సిబ్బంది పాల్గొన్నారు.



## పత్రాలు లేకున్నా పరేషాన్

### చెన్నూరులో బీజేపీ నాయకుడి ఆగడాలు

### ఓ వ్యక్తి స్థల ఆక్రమణకు విశ్వ ప్రయత్నం

### పిర్యాదు చేసినా స్పందించని అధికార యంత్రాంగం

ెన్నూర్, ఏప్రిల్ 14. (ప్రభాత ఉదయం) ధ్రువీకరణ పత్రాలు లేనప్పటికీ చెన్నూరు పట్టణంలోని ఓ వ్యక్తికి సంబందించిన భూమిని ఆక్రమించేందుకు చెన్నూరు పట్టణానికి చెందిన ఓ బీజేపీ నేత చేస్తున్న ఆగడాలు ఆలస్యంగా వెలుగు చూసాయి. చెన్నూరు శివారు సర్వే నెం 992లో గల 3గుంటల స్థలం గత కొద్ది ఏళ్ల క్రితం పట్టణానికి చెందిన బాసింగాల భద్రయ్య కొనుగోలు చేయగా, అట్టి స్థలాన్ని ఆక్రమించేందుకు గానూ చెన్నూరు పట్టణానికి చెందిన ఓ బీజేపీ నేత విశ్వ ప్రయత్నం చేస్తూ, భూ యజమాని బాసింగాల భద్రయ్యను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ భూమి చుట్టూ అతను ఏర్పాటు చేసుకున్న హద్దులను తొలగిస్తున్నట్లు సోమవారం రోజున బాధితుడు బాసింగాల భద్రయ్య ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ నాయకుడు చేస్తున్న ఆగడాలను గూర్చి స్థానిక పోలీసులకు పిర్యాదు చేస్తున్నా ఫలితం లేకుండా పోతుందని, గత సీఐ రవీందర్ అక్రమార్కుల పక్షాన నిలిచి అతని పట్ల బెదిరింపులకు పాల్పడినట్లు భాదితుడు భద్రయ్య తెలిపారు. ఇటీవలే ఏర్పాటు చేసిన హద్దులను సైతం అట్టి బీజేపీ నాయకుడు సోమవారం రోజున రాత్రికి రాత్రే తొలగించాడని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు తనకు న్యాయం చేసి ఆక్రమణకు యత్నిస్తున్న బీజేపీ నాయకుడిపై చర్యలు తీసుకువాలని భాదితుడు భద్రయ్య అధికారులను కోరుతున్నాడు.

## శంషాబాద్ అసలైన ఖాజీ అలీ భాయ్

### వివాహాల కోసం అతడినే సంప్రదించాలి



శంషాబాద్, ఏప్రిల్ 14. ప్రభాత ఉదయం. శంషాబాద్ మునిసిపల్ కేంద్రానికి చెందిన ఖాజీ మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూమ్ చిస్తీ అలియాస్ అలీ భాయ్ అధికారిక ఖాజీ అని ఓ ప్రకటనలో తెలిపారు. గత 25 సంవత్సరాలుగా శంషాబాద్ మండల ప్రజలకు సేవలు అందిస్తున్నారు. రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖచే నియమించబడిన డిప్యూటీ ఖాజి అలీ భాయ్ అని తెలిపారు. శంషాబాద్ మండల ప్రజలు వివాహముల కొరకు అలీ బాయ్ ని సంప్రదించవలసిందిగా సూచించారు . కొందరు వ్యక్తులు తామే ఖాజీ అంటూ . బహిరంగంగా ప్రచారం చేసుకుంటున్నారని అలాంటి వారి తో జాగ్రత్తగా ఉండాలని కోరారు. వివరాల కోసం ఫోన్ నంబర్ – 9849469053 ను సంప్రదించాలని కోరారు.

# నిర్మానుష్య ప్రాంతాలలో నిఘా ఏది?





బాబుల్ రెడ్డి నగర్ ప్రధాన రహదారి పై ఉన్న పార్కింగ్





పార్కింగ్ పక్కనే ఉన్న మద్యం షాపు



మద్యం విషయంలో కత్తిపోట్లకు గురైన వ్యక్తి

### మైలార్ దేవుపల్లిలో మందుబాబుల హల్చల్

### ఖాళీ స్థలం కనిపిస్తే చాలు ఓపెన్ బార్లుగా మలుస్తున్న వైనం.

### చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న పోలీసులు

రాజేంద్రనగర్ : ఏప్రిల్ 14 ( ప్రభాత ఉదయం) మత్తుకు బానిసైన యువత క్షణికావేశంలో తాము ఏంచేస్తున్నామో తెలియకుండా ఇతరుల ప్రాణాలను హరిస్తున్నారు. నిన్న అత్తాపూర్ డివిజన్ పరిధిలోని ఖాజా నగర్ లో మందు కోసం రెండు గ్రూపులు కొట్లాడగా ఒకరి ప్రాణాలు పోయేంతవరకు వచ్చింది. ప్రస్తుతం సయ్యద్ బాబా అనే వ్యక్తి మృత్యువుతో పోరాడుతూ ఉస్మానియాలో చికిత్స పొందుతున్నారు. ఒక అత్తాపూర్ లోనే కాదు రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అన్ని డివిజన్లో గల నిర్మానుష్య ప్రాంతాలలో ఇదే పరిస్థితి దాపురించింది. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరమని తెలిసిన గ్రూపులుగా ఏర్పడి విచ్చలవిడిగా మద్యం సేవిస్తున్నారు. నిర్మానుష్య ప్రదేశాల్లో నిఘా పెట్టి అల్లరి మూఖల ఆట కట్టించాల్సిన పోలీసు వ్యవస్థ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో ఇలాంటి ఘటనలు కోకోల్లాలుగా జరుగుతున్నాయి.

**మైలర్ దేవుపల్లిలో మందుబాబుల హల్చల్.**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలర్ దేవుపల్లి లో మందుబాబులు హల్చల్ సృష్టిస్తున్నారు. డివిజన్ పరిధిలో ఖాళీ స్థలాలు, పార్కింగ్ స్థలాలను అడ్డాలుగా మార్చుకొని బహిరంగంగా మద్యం సేవించడం ఇక్కడ శర మామూలు అయింది. ప్రధానంగా బాబుల్ రెడ్డి నగర్ ప్రధాన రహదారిపై ఉన్న పార్కింగ్ స్థలాల్లో గ్రూపులుగా ఏర్పడి మద్యం సేవించడం, తాగిన మైకంలో ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం ఇక్కడ నిత్యం జరుగుతున్న ఘటనలు. ఒక్క బాబు రెడ్డి నగరే కాదు డివిజన్ పరిధిలోని టాటా నగర్, ఇందిరాగాంధీ సొసైటీ, శివరాంపల్లి రైల్వే స్టేషన్, పల్లె చెరువు, లక్ష్మీగూడ పులిగుట్ట, మధుబన్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఉన్న ఖాళీ స్థలాల్లో నిత్యం మందు బాబులు బహిరంగంగా మద్యం సేవిస్తూ ఉంటారు. ఈ ప్రదేశాలలో మద్యం సేవించడం విషయమై ఎవరైనా ఫిర్యాదు చేస్తే... వాళ్ళ జాడ తెలుసుకొని మరి దాడులకు తెగబడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. బహిరంగ ప్రదేశాల్లో అల్లరి మొక్కలు చేస్తున్న ఆగడాలను అరికట్టాల్సిన పోలీసు వ్యవస్థ చూసి చూడనట్లు వ్యవహరించడం తో అత్తాపూర్ లాంటి ఘటనలు నిత్యం జరుగుతున్నాయి. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు నిర్మానుష్య ప్రాంతాలు, ఖాళీ స్థలాలు, ప్రధానంగా పార్కింగ్ ప్రదేశాలలో నిఘా ఉంచి అల్లరిముకల ఆట కట్టించాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.

## కాటేదాన్ శ్రీ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



రాజేంద్రనగర్, ఏప్రిల్ 14(ప్రభాత ఉదయం) తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు యువత పాల్గొని రక్తదానం చేశారని శ్రీ అయ్యప్ప స్వామి సేవ సమితి సభ్యులు తెలిపారు..మైలర్ దేవ్ పల్లి డివిజన్ కాటేదాన్ అయ్యప్ప స్వామి సేవ సమితి ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కొరకు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ రక్తదాన శిబిరంలో అయ్యప్ప స్వామి భక్తులు స్థానిక యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం నిర్వహించారు.రక్తదానం నిర్వహించిన ప్రజలకు అయ్యప్ప స్వామి సేవాసమితి సభ్యులు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు .



రక్తదాన శిబిరంలో పాల్గొన్న మాజీమంత్రి నిరంజన్ రెడ్డి

## అంబేద్కర్ ఆశయాల కోసం పనిచేయాలి

### మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

కొత్తకోట, ఏప్రిల్ 14 (ప్రభాత ఉదయం) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల కోసం నేటి సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు పనిచేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 134వ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులుఅర్పించారు. సోమవారం మండల అధ్యక్షులు ఇజ్రాయిల్ అధ్యక్షతన నిర్వహించిన రక్తదాన శిబిరంలో దళిత యువకులు పాల్గొని 53 యూనిట్స్ రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువకులను మాజీ మంత్రి, స్థానిక రాజకీయ పార్టీ నాయకులు అభినందించారు. సాయంత్రము అంబేద్కర్ శోభాయాత్ర భారీ ఊరేగింపు యువకులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, మాజీ జిల్లా జెడ్పి వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మాజీ జెడ్పిటిసి పి. విశ్వేశ్వర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బోయేజ్,మాజీ సిడిసి చైర్మన్ చెన్నకేశవరెడ్డి, కృష్ణారెడ్డి, అయ్యన్న,శేఖర్ రెడ్డి,వేముల శ్రీనివాసరెడ్డి, మేస్త్రి శ్రీను,గాడిల ప్రశాంత్, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, కొమ్ము సుజ్ఞానం, జేకే రాజు, ప్రేమ దానం, సుభాష్, కిరణ్, నాగభూషణం,మహేష్, చంద్రమోహన్,సంపత్ కుమార్, మంద ప్రశాంత్, వినోద్, జెకె ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## చాకెపల్లిలో ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

### డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ముత్యాల బాపగౌడ్, జాడి రాజేందర్

చెన్నూర్, ఏప్రిల్ 14. (ప్రజా సంగ్రామం): చెన్నూర్ నియోజకవర్గంలో భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నవభారత నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని, చెన్నూర్ మండలంలోని చాకెపల్లి గ్రామంలో “డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్”చిత్రపటానికి పూలమాల వేసి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాడి ప్రేమ్ చంద్, సోదరి రాజబాపు, బల్ల నాగరాజ్, జనగామ శ్రీనివాస్, సమ్మయ్య, దేవదాస్, రవి, వినోద్, సుధాకర్, విజేందర్, మొగిలి, సునీల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

### మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీ కుర్వ హన్మంతు

### విశ్వమానవుడు అంబేద్కర్



గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14 (ప్రభాత ఉదయం)నవభారత వైతాళికుడు.. విశ్వమానవుడు.. సామాజిక సమతా స్ఫూర్తి.. సమున్నత విజ్ఞాన మూర్తి.. బడుగుల దీప్తి.. అణగారిన వర్గాల ఆశాజ్యోతి.. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్.. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం కేటిదొడ్డి మండలంలో వైభవంగా జరిగాయి. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కేటిదొడ్డి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు నాయకులు ఉరుకుందు, టీచర్ గోవింద్, యుగంధర్ గౌడ్ తదితరులు పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు మాట్లాడుతూ....సమాజంలోని అంటరానితనాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ముందుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొండన్న, గోపాల్,డీ. వీరేశ, ఆర్. వీరన్న, హెచ్ తాయన్న, హెచ్ వీరన్న , హెచ్ ఉలిగప్ప, , హెచ్ నరసింహ, హెచ్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్

కొత్తకోట, ఏప్రిల్ 14(ప్రభాత ఉదయం) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ అన్నారు. సోమవారం కొత్తకోటలో సిఐటియు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు .ఈ సందర్భంగా ఆశ కార్యకర్తలు ఆర్పీ కార్మికులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారిభాగ్య పుష్ప మంజుల రజిత శ్వేతా రేణుక కాంచన ఆర్ పి లావణ్య సౌజన్య వరలక్ష్మి చంద్రకళ రజిత లక్ష్మి ఎస్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. “RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608